మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

శనివారం SATURDAY 11.1.2025 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 14 || సంచిక (Issue): 197 || వెల (Price) రూ.6.50

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


ద్వాదశి

శనివారం, సూర్యోదయం: 6-49, సూర్యాస్తమయం: 5-59. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం హేమంత రుతువు పుష్య మాసం శుక్ల పక్షం తిథి: ద్వాదశి ఉదయం 8-22 వరకు, తదుపరి త్రయోదశి. నక్షత్రం: రోహిణి పగలు 12-29 వరకు. వర్జ్యం: సాయంత్రం 5-50 నుంచి రాత్రి 7-21 వరకు. రాహుకాలం: ఉదయం 9-36 నుంచి ఉదయం 11-00 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 6-49 నుంచి ఉదయం 8-48 వరకు. అమృతకాలం: ఉదయం 9-27 నుంచి ఉదయం 10-58 వరకు.

రూపీ @86.04



చారిత్రక కనిష్ఠానికి పతనం

ఒక్కరోజే 18 పైసలు క్షీణత

› 8

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..



› 2

పంటలు ఎండుతున్న దశలో సాగునీటి కోసం రైతులు రోడ్డెక్కుతున్నారు. తాజాగా శుక్రవారం కరీంనగర్ జిల్లా చొప్పదండి తహసీల్దార్ కార్యాలయం వద్ద రైతులు ఆందోళన చేపట్టారు. రేవెల్లి మినీ ట్యాంక్‌బండ్ నుంచి సాగునీరు అందించాలని డిమాండ్ చేస్తూ రాగంపేట, రేవెల్లి, చిట్యాలపల్లి గ్రామాల రైతులు పెద్దఎత్తున ధర్నాకు దిగారు. ప్రజావాణి ద్వారా ప్రభుత్వానికి విన్నవించినా ఫలితం లేకపోవడంతోనే రోడ్డెక్కినట్టు వారు తెలిపారు.

# యాసంగిలో సాగు సంకటం!

సాగునీటికి తండ్లాట ఊరూరా పోరుబాట

## మేజర్ ప్రాజెక్టుల్లో అరకొరగానే నీటి నిల్వలు

- అంచనాలు ఒకలా.. క్షేత్రస్థాయి పరిస్థితులు మరోలా
- 357 టీఎంసీలతో యాసంగి సాగుకు ప్రతిపాదనలు
- ప్రస్తుతం అందుబాటులో ఉన్నది 280 టీఎంసీలే..
- నిర్వహణ లేక పూడుకుపోయిన డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్
- చివరి ఆయకట్టుకూ సాగునీరు అందించలేని దైన్యం
- దిక్కుతోచని స్థితిలో ఇంజినీర్లు.. ఆందోళనలో రైతులు

హైదరాబాద్, జనవరి 10 (నమస్తే తెలంగాణ): యాసంగి సీజన్‌కు సంబంధించి ప్రాజెక్టుల కింద నిర్దేశిత ఆయకట్టుకు సాగునీరందడం కష్టమేనని సర్వత్రా అభిప్రాయం వ్యక్తమవుతున్నది. క్షేత్రస్థాయి పరిస్థితులకు భిన్నంగా అంచనాలు రూపొందించారని ఫీల్డ్ ఇంజినీర్లు వివరిస్తున్నారు. అంచనాల మేరకు సాగునీటి నిల్వలు అందుబాటులో లేవని, చివరి ఆయకట్టుకు నీరు అందించడం గగనమేనని ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం వాతావరణంలో తేమ, ఇప్పుడిప్పుడే నాట్లు వేస్తున్న క్రమంలో నీటి అవసరం అంతగా లేదని.. కానీ, ముున్ముందు డిమాండ్ విపరీతంగా పెరిగే అవకాశముందని, అందుకు అనుగుణంగా నిల్వలు లేవని ఇంజినీర్లు వెల్లడిస్తున్నారు. వెరసి యాసంగి సాగులో నీటితిప్పలు తప్పకపోవచ్చని ముందస్తుగానే ఆయకట్టు రైతులను హెచ్చరిస్తున్నారు. ఎస్సారెస్పీ, ఎల్లంపల్లి, ఎల్‌ఎండీ, మిడ్‌మానేరు, కడెం, నిజాంసాగర్, సింగూరు, నాగార్జునసాగర్, శ్రీశైలం తదితర మేజర్, మీడియం, మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో డిసెంబర్ మొదటివారం నాటికి తాగునీటి అవసరాలు పోగా, 354.88 టీఎంసీల › 10వ పేజీలో



ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ నాయకత్వంలో రైతులు ఆందోళన బాట పట్టారు. కామారెడ్డి కలెక్టరేట్ వరకు 15 కిలోమీటర్ల పాదయాత్ర చేపట్టారు.



### సాగునీరందించి రైతులను ఆదుకోండి

గోదావరి లిఫ్టు కింద పంట పొలాలు ఎండుతున్నయ్

మంత్రి ఉత్తమ్‌కు ఫోన్ ద్వారా కొప్పుల ఈశ్వర్ వినతి

రైతులతో కలిసి దమ్మన్నపేట వద్ద గోదావరి నది పరిశీలన


*గోదావరి ఎడారిని తలపిస్తున్నది. పంటలు ఎండిపోయే ప్రమాదం ఉన్నందున ప్రభుత్వం గోదావరిలోకి నీటిని విడుదల చేయాలి.* – కొప్పుల ఈశ్వర్

› 10

**మరో రైతు బలవన్మరణం** పంట దిగుబడులు రాక అప్పులపాలు › 10 వరంగల్ జిల్లాలో అన్నదాత ఆత్మహత్య



ఎంత మొరపెట్టుకుంటున్నా ఉద్యోగ విరమణ చేసిన వారికి ప్రభుత్వం నుంచి హక్కుగా రావాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందడం లేదు. ఏడాదిగా వారంతా ఆఫీసుల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. తమకు రావాల్సిన విరమణ ప్రయోజనాల కోసం అధికారులకు వినతిపత్రం అందించేందుకు సచివాలయంలో శుక్రవారం ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు చాంబర్ వద్ద బారులు తీరిన రిటైర్డ్ ఉద్యోగులు




# సచ్చినంక ఇస్తరా?

## విరమణ ప్రయోజనాలపై విశ్రాంత ఉద్యోగుల ఆవేదన

- ఏడాదిగా రిటైర్డ్ ఉద్యోగుల ఎదురుచూపులు
- సచివాలయం చుట్టూ కాగితాలతో ప్రదక్షిణలు
- ఇప్పటికే హైకోర్టును ఆశ్రయించిన పలువురు
- 45 రోజుల్లో వడ్డీతోసహా చెల్లించాలని ఆదేశం
- హక్కుగా రావాల్సిన మొత్తంపై కోర్టుకు బారులు

› 12



ప్రభుత్వం చెల్లించాల్సింది 4000 కోట్లు



# రేవంత్‌పై బండికి ఎందుకంత ప్రేమ?

- ఇద్దరి మధ్య అంతర్గత లావాదేవీలు
- అందుకే సంజయ్ నోట రేవంత్ మాట
- సీఎంకు ఏజెంట్లుగా బీజేపీ నాయకులు
- మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి మండిపాటు

*రేవంత్‌రెడ్డి ఏజెంట్లుగా బీజేపీ నాయకులు పని చేస్తున్నరు. రేవంత్‌రెడ్డి గొంతును బండి సంజయ్ వినిపిస్తున్నడు.. రేవంత్‌రెడ్డిని తిడితే బండికెందుకు ప్రేమ పొంగుకొస్తున్నది? ఏంది మీ మధ్య సంబంధం?* –జగదీశ్‌రెడ్డి

సూర్యాపేట, జనవరి 10 (నమస్తే తెలంగాణ) : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తిడితే కాంగ్రెస్ నేతలకు రాని కోపం బీజేపీ నాయకుడు, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌కి ఎందుకు వస్తున్నదని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ప్రశ్నించారు. 'రేవంత్‌పై బండికి ప్రేమ ఎందుకు పొంగుకొస్తున్నది? ఏంటి మీ మధ్య సంబంధం? బండిది › 3వ పేజీలో

### హైదరాబాద్ ఇమేజ్ పెంచిన ఫార్ములా రేస్

ఈ-రేస్ నిర్వహణతో అంతర్జాతీయ దృష్టిని నగరం ఆకర్షించింది వాస్తవం

ఇందుకు కేటీఆర్ చేసిన కృషిని మరువలేం

అసెంబ్లీలో వ్యాఖ్యలపై కేటీఆర్‌కు సారీ చెప్పిన


కేసీఆర్ భోళా శంకరుడు.. గొప్ప నేత

ఆయన తెచ్చిన పథకాలు చాలా గొప్పవి

హైదరాబాదీలను రోడ్డున పడేస్తున్న హైడ్రా

కాంగ్రెస్‌పై నగర ప్రజలకు నమ్మకం లేదు

ఎమ్మెల్యే దానం నాగేందర్ వ్యాఖ్యలు



*హైదరాబాద్‌లో కాంగ్రెస్ ఒక్క సీటు కూడా గెలవలేదు. ఎందుకంటే, కాంగ్రెస్‌పై ప్రజలకు నమ్మకం లేదు. వారికి ఆ భరోసా ఇవ్వలేకపోతున్నాం. హైడ్రా వల్ల ఇది మరింత డేంజర్‌గా తయారైంది. హైడ్రాతో ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చింది.* -దానం నాగేందర్, ఎమ్మెల్యే

› 3

### స్కాలర్‌షిప్‌కూ బయోమెట్రిక్ › 9

బ్యాంక్ ఖాతా సీడింగ్ కూడా..

ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలు



› 10

ఉపరితల ఆవర్తనం ఎఫెక్ట్..

### పెరగనున్న చలి

### ఉద్యోగులా.. బానిసలా?

వారంలో 90 గంటలు పని చేయాలన్న ఎల్‌అండ్‌టీ చైర్మన్

తెలివిగా పనిచేస్తే చాలంటూ హర్ష్ గోయెంకా కౌంటర్ › 7

ప్రముఖుల నుంచీ విమర్శలు



ఇటీవల కొడంగల్ నియోజకవర్గంలోని గురుకుల పాఠశాలకు వెళ్లిన తిరుపతిరెడ్డికి విద్యార్థులతో స్వాగతం చెప్పిస్తున్న అధికారులు

# ఎనుములవారి కుటుంబ పాలన!

- ముఖ్యమంత్రి సోదరుడికి 'అధికార' మర్యాదలు
- ఏ హోదా లేని వ్యక్తికి జిల్లా కలెక్టర్ స్వాగతాలు
- బూట్లు లేకుండా విద్యార్థులతో ఎండలో పరేడ్
- పిల్లలతో బ్యాండు కొట్టించుకుంటూ ఎదుర్కోలు
- ఆలస్యంగా వెలుగులోకి.. సోషల్‌మీడియాలో వైరల్
- వికారాబాద్ జిల్లాకు ముఖ్యమంత్రిగా తిరుపతిరెడ్డి!
- రాష్ట్రానికి అరడజన్ మంది సీఎంలా?: కేటీఆర్

వికారాబాద్, జనవరి 10 (నమస్తే తెలంగాణ): ఆయనో మంత్రి కాదు! ఎంపీ.. ఎమ్మెల్యే అంతకన్నా కాదు! సర్పంచ్.. చివరికి వార్డు మెంబర్ కూడా కాదు! కానీ, ఆయన వస్తున్నాడంటే అధికారయంత్రాంగం మొత్తం కదులుతుంది. సాక్షాత్తూ ఐఏఎస్ ఆఫీసర్ సైతం ఎదురొచ్చి చేతులు కట్టుకొని నిలబడి.. పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతిస్తారు. ఎండలో చెప్పులు లేకుండా పాఠశాల విద్యార్థులు పరేడ్ చేస్తారు.. బ్యాండు వాయించుకుంటూ ఎదుర్కోలు పలుకుతారు. ఇన్ని రాచమర్యాదలు అందుకుంటున్న ఆయనకు ఉన్న హోదా 'ఏమిటీ' అంటే.. ఆయన 'సీఎం › 11వ పేజీలో

# డాటాలోనూ తొండాట!

## 'సుంకిశాల' సమాచారానికి, దేశభద్రతకు ముడి

### సర్కారు గోప్యత.. మేఘాను కాపాడేందుకేనా?

**రిటెయినింగ్ వాల్ కుప్పకూలిన ఘటనలో ఏ చర్యలు తీసుకున్నరో కూడా వెల్లడించరట**


**సెక్షన్ 8 హెచ్ కింద సమాచారం ఇవ్వలేమని పురపాలక శాఖ లిఖితపూర్వక సమాధానం**

**విజిలెన్స్ రిపోర్టు గోప్యత వెనుక మతలబేంది?**

**నాడు ఈస్టిండియా కంపెనీ అని విమర్శించి నేడు మేఘాను ఎందుకు కాపాడుతున్నరు?**


**సామాజిక కార్యకర్త గవినోళ్ల శ్రీనివాస్ ఆగ్రహం**

**సమాచారంపై అప్పీలుకు వెళ్తానని వెల్లడి**



డాటా ఇవ్వలేమంటూ మున్సిపల్ అధికారులు ఇచ్చిన సమాధాన పత్రం

హైదరాబాద్ సిటీబ్యూరో, జనవరి 10 (నమస్తే తెలంగాణ): నల్లగొండ జిల్లా సుంకిశాల వద్ద చేపట్టిన జలమండలి పనుల్లో ఒక్కసారిగా రిటెయినింగ్ వాల్ కూలిన ఘటనపై ప్రభుత్వ వ్యవహార శైలి మరోమారు చర్చనీయాంశంగా మారింది. ఇంత పెద్ద ఘటన జరిగి నాలుగు నెలలైనా, వాస్తవాలను ప్రజల ముందు బహిర్గతం చేయకపోగా, దేశ భద్రతతో ముడిపెట్టి సమాచార విషయంలో గోప్యతను పాటిస్తున్నది. ఘటనకు కారణమైన మేఘా ఇంజినీరింగ్ కంపెనీపై చర్యలు తీసుకోకుండా కాపాడుకుంటూ వస్తున్నది. జలమండలిలో ఐదుగురు ఇంజినీర్లపై చర్యలు తీసుకున్న › 10వ పేజీలో



### అర్ధరాత్రి వేళల్లో సినిమాలేంటి?

**ప్రజల ఆరోగ్యం, బాగోగులు మీకు పట్టవా?**

**రోడ్లపై తిరిగేందుకు మీ పిల్లల్ని పంపిస్తారా?**

**సినిమా అదనపు షోలకు అనుమతినివ్వొద్దు**

**'గేమ్ చేంజర్' టికెట్ ధరల పెంపు మీద 24 గంటల్లోగా పునఃసమీక్షించండి**

**రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు**

› 11

### అసెంబ్లీ ప్రకటనకు విలువ లేదా?

**బెనిఫిట్ షోలపై మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం**


**సర్కార్‌పై సభాహక్కుల నోటీసులిస్తాం :హరీశ్**

### రైతుల హక్కులను కాలరాయొద్దు

శాంతియుతంగా ఆందోళన చేస్తుంటే పోలీసుల ప్రమేయం ఎందుకు? › 8

ఫార్మా రైతులకు హైకోర్టులో ఊరట

ధర్నాలు, సమావేశాలపై ఆంక్షలు రద్దు



# పేరుకే పూడిక.. తవ్వేదంతా ఇసుక

- ఎగువ మానేరు పూడికపై గతంలోనే స్టడీ
- ప్రాజెక్టుల్లో 70 శాతం మేలిమి ఇసుక
- బహిరంగ మార్కెట్‌లో భారీ డిమాండ్
- క్వాలిటీలో ఎల్‌ఎండీ, ఎంఎండీ నం1
- ఈ నేపథ్యంలోనే 'తోడుకునే' ప్రణాళికలు
- వివరాల వెల్లడికి అధికారుల నిరాకరణ
- పైలట్ ప్రాజెక్టు కాంట్రాక్టు 20 ఏండ్లట!

'మానేరు' మర్మమిదే!



హైదరాబాద్, జనవరి 10 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో అనేక పురాతన, ప్రాధాన్యమైన జలాశయాలు ఉన్నాయి. పూడిక పేరుకుపోయి నీటినిల్వ సామర్థ్యాన్ని దారుణంగా కోల్పోయాయి. వీటన్నింటినీ వదిలి ప్రభుత్వ పెద్దలు కేవలం లోయర్ మానేరు డ్యామ్, తెలంగాణ ఆవిర్భావం తర్వాత పూర్తయిన మధ్యమానేరు డ్యామ్‌లలోనే పూడిక తీసేందుకు › 12వ పేజీలో

# ఆటోలు ఔటర్ అవతలికే!

- కోర్ సిటీలో డీజిల్ వాహనాలు ఉండనివ్వం
- ప్రపంచ నగరాలతో పోటీపడేలా ఫ్యూచర్ సిటీ
- సీఐఐ జాతీయ సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డి
- 26 తర్వాత జిల్లాల్లో ఆకస్మిక తనిఖీలని వెల్లడి

### మరో ఆటోడ్రైవర్ ఆత్మహత్య › 11

- గిరాకీ లేక మనస్తాపం.. కొత్తగూడెంలో విషాదం